

రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

వనస్థలిపురం, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డిని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కలి మధుకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా విశేష కృషి చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డికి ఈ పదవి రావడం సంతోష కరమని, అందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న ప్రజాపాలనకు సబ్బండ వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించడం హర్షణీయమన్నారు.

● అబ్దుల్లాపూర్‌మెట్: రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మల్‌రెడ్డి రాంరెడ్డిని పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళాఅధ్యక్షురాలు యంజాల పరమేశ్వరీ సంజీవ మంగళవారం కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, అభినందనలు తెలిపారు.

● చంపాపేట: రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డిని మంగళవారం చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి కలిసి, బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బద్రీనాథ్, తోకటి కిరణ్, కారుకొండ శివ, బండి సురేందర్, గడ్డం వెంకటేష్, జంగయ్యగౌడ్, రాము యాదవ్, వీరేష్, అబ్దుల్లా, సుజాత, యాదమ్మ, మాధవి, సరిత, అలివేలు, భాగ్య లక్ష్మి, బేబి తదితరులు పాల్గొన్నారు.

● హయత్‌నగర్: తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన మల్‌రెడ్డి రాంరెడ్డిని మంగళవారం హయత్‌నగర్ బంజారాకాలనీకి చెందిన గుగులోతు బాలునాయక్, దాసు నాయక్, సూర్యానాయక్, వచ్చానాయక్, సతీష్, రాజు, జైపాల్, బాలాజీ నాయక్, శంకర్ కలిసి శాలువాతో సన్మానించారు.

ప్రశంసలందుకున్న నాటక ప్రదర్శనలు

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): శివాని ఆర్ట్స్, వైఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి త్యాగరాయగానసభలో శ్రీకృష్ణరాయబారం తోపాటు కళారాజ్యం నాటక సంస్థచే రామభక్త హనుమాన్ నాటకాన్ని ప్రదర్శిం చారు. హనుమాన్ నాటకంలో ఆంజనేయుడుగా మున్నంగి జగన్, గరుత్మంతు డుగా సాల్వాచారి, నారదుడుగా గాబ్రియేల్, సత్యభామగా సాయిలక్ష్మి నటించారు. కృష్ణరాయబారం నాటకంలో కృష్ణుడిగా మున్నంగి దయాకర్, దుర్యోధనుడిగా సాంబశివరెడ్డి పోటాపోటీగా పద్యరాగాలాపనతో ప్రేక్షకుల ప్రశంసపొందారు. ఇతర పాత్రల్లో మల్లాది వెంకటరమణ, శ్రీరామ్ తదితరులు నటించారు. చిందు యక్షగానాన్ని చెన్నయ్య పుల్లయ్య బృందం ప్రదర్శించింది.



జాతీయ రహదారిపై బోల్తా పడ్డ ట్యాంకర్

అదుపుతప్పి జాతీయ రహదారిపై ట్యాంకర్ బోల్తా

అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ శివారు అబ్దు ల్లాపూర్‌మెట్ సమీపంలోని గండి మైసమ్మ ఆలయం వద్ద విజయవాడ జాతీయ రహదారిపై ఓ కెమికల్ ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపుకువెళుతున్న రహదారిలో ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు క్రేన్ సహాయంతో ట్యాంకర్‌ను తొల గించి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నారు.

మద్యానికి బానిసై..ఆటో డ్రైవర్ ఆత్మహత్య



రమేష్ (ఫైల్)

చాదర్‌ఘాట్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): మద్యంకు బానిసైన ఆటో డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులను తాళ లేక ఉరివే సుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సలీంనగర్ బంజారా బస్తీలో జరి గింది. మలక్‌పేట ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. బంజారా బస్తీ నివాసి రాత్లావత్ రమేష్(30) ఆటోడ్రైవర్. ఇత నికి 2017లో సరితతో వివాహం జరిగింది. ఇద్దరు ఆడపిల్లలు. కరోనాతో సరిత చనిపోయిన తర్వాత ఏడు నెలల క్రితం రమేష్ కర్ణాటకకు చెందిన ప్రియతో వివాహమైంది. మొదటి భార్యకు చెందిన ఇద్దరు పిల్లలను కూడా ప్రియ చూసుకుంటోంది. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో రమేష్ ప్రతి రోజూ మద్యం తాగి ఇంటికి రావడం, భార్య ప్రియతో గొడవ పడుతుండేవాడు. సోమవారం రాత్రి కూడా మద్యం మత్తులో భార్యతో గొడవ పడ్డాడు. తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో గదిలోకి వెళ్లి తలుపులు బిగించుకున్నాడు. బస్తీవాసులందరూ వచ్చి తలుపులు తెరిచేలోపే రమేష్ ఉరేసుకున్నాడు. ఈ మేరకు అన్న గణేష్ మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును మలక్‌పేట ఎస్ఐ సురేష్ దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): హైదరా బాద్ శివారు విజయవాడ జాతీయ రహదారిపై లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అబ్దుల్లా పూర్‌మెట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలి యని వ్యక్తి(40) మంగళవారం సాయంత్రం అబ్దుల్లాపూర్ మెట్ బ్రిలియంట్ కళాశాల కమాన్ సమీపంలో విజయవాడ జాతీయ రహదారిని దాటుతున్నాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపుకు వెళ్తున్న లారీ అతడిని ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా ఎలాంటి ఆధారాలూ లభించలేదు. మృతుడి ఒంటిపై బ్లూకలర్ జీన్స్, చెక్స్ షర్ట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీడిన హత్య కేసు మిస్టరీ.. నిందితుడి అరెస్ట్

చిక్కడపల్లి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): బాగ్‌లింగంపల్లి మీనాక్షి టిఫిన్ సెంటర్ ఎదుట ఫుట్‌పాత్‌పై శనివారం రాత్రి జరిగిన వృద్ధుడి హత్యకేసు మిస్టరీ వీడింది. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం విలేక రుల సమావేశంలో చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, ఎస్ఐలు నాగరాజు, యశ్‌పాల్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. సూర్యాపే ట్‌కు చెందిన చేపూరి నరేందర్(41) ఏడాది క్రితం నగరానికి వచ్చి క్యాటరింగ్ చేసే వారి వద్ద పనిచేస్తున్నాడు. బాగ్‌లింగంపల్లిలో కూరగాయల షాపులో పని చేస్తున్న శాస్త్రిగోపాల్(72)తో నరేందర్‌కు పరిచయం ఏర్పడింది. చెడువ్యసనా లకు, మద్యానికి అలవాటుపడ్డ నరేందర్ సుందరయ్యపార్కువద్ద శాస్త్రిగోపాల్‌తో కలిసి నిద్రపోయేవాడు. ఈనెల 17వ తేదీ ఉదయం పార్కువద్ద గల పాన్‌షాపు పక్కన శాస్త్రిగోపాల్ తన లగేజీని భద్రపరచడాన్ని నరేందర్ గమనించాడు. తన దుస్తులు, సామాన్లను కూడా అక్కడ ఉంచాలని కోరగా శాస్త్రిగోపాల్ అంగీకరిం చలేదు. కోపోద్రిక్తుడైన నరేందర్ అదేరోజు రాత్రి మీనాక్షి హోటల్ ఎదుట ఫుట్ పాత్‌పై నిద్రపోతున్న శాస్త్రిగోపాల్ తలపై బండరాయితో మోది హత్య చేసి పారిపోయాడు. కేసు దర్యాప్తు ప్రారంభించిన సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీ సులు నిందితుడు నరేందర్‌ను మంగళవారం నల్లకుంటలో అదుపులోకి తీసుకు న్నారు. విచారణ నిమిత్తం అతడిని చిక్కడపల్లి పోలీసులకు అప్పగించారు.

లాభాల బాటలో

రైతు సేవా సహకార సంఘం

డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య

హయత్‌నగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం లాభాల బాటలో పయనిస్తోందని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో జరిగిన 50వ సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడి చిన సంవత్సరంలో సంఘం రూ.3.22 కోట్ల లాభా లను గడించిందన్నారు.

సిబ్బంది అధికారులు, పాలకవర్గం కృషి వల్ల సంఘం అన్ని విధాలుగా ముందుకు సాగుతోంద న్నారు. రైతులు తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించి, తిరిగి రుణాలు పొందాలన్నారు. సంఘం సభ్యుడు అకాల మరణం చెందితే సంఘం నుంచి ఆ కుటుంబానికి రూ.25 వేలు అందజేస్తామన్నారు. సంఘమే సబ్సిడీ భరించి రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పనిముట్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన రుణమాఫీని సంఘ సభ్యుడి ఖాతాలో వేస్తామని చెప్పారు. కొహెడ గ్రామంలో నిర్మిస్తున్న 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు పూర్తయ్యాయని తెలి పారు. మరో 1500 మెట్రిక్‌టన్నుల సామర్థ్యం గల శీతలగిడ్డంగి నిర్మాణదశలో ఉందన్నారు. బీఎన్‌రెడ్డి, కొహెడా, తొర్రూర్ శాఖల ద్వారా వినియోగదారులకు మంచి సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. సంఘ సభ్యుల నంచి సేకరించిన డిపాజిట్లపైన అధికవడ్డీ చెల్లిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చై ర్మన్ కొత్త రాంరెడ్డి, పాలవవర్గం సభ్యులు వంగేటి లక్ష్మారెడ్డి, చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, నర్సింగ్ రావు, కొండ్రు స్వప్న, యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సీఈవో రాందాసు తదితరులు పాల్గొన్నారు.

జింక కొమ్ములు అమ్మేందుకు యత్నం

● ఇద్దరిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



పోలీసుల అదుపులో నిందితులు, వారి చేతిలో కొమ్ములు

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): జింక కొమ్ములను అమ్మేం దుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మెదక్ ఫారెస్ట్ రేంజ్ అధికా రులతో కలిసి పట్టుకున్న నిందితులను బోయిన్‌పల్లి పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లాకు చెందిన శోభన్‌బా బు సికిందల్‌పూర్‌లో పండ్ల వ్యాపారం చేస్తుంటాడు. వరంగల్ జిల్లాకు చెంది న బోనాల నాగా చారికి (గోల్డ్ స్మిత్) శోభన్‌బాబుతో కొద్దిరోజుల క్రితం పరిచయం ఏర్ప డింది. అలా ఇద్దరూ ఫోన్ నంబర్లు మార్చుకొని అప్పుడప్పుడు మాట్లా డుకునేవారు. ఈ క్రమంలో ఒకటి రెండు సార్లు అడివిలో దొరికే పలు రకాల పిట్టల మాంసాన్ని శోభన్‌బాబు నాగాచారి అమ్మాడు. సికింద్రాబా ద్‌లో జింక కొమ్ములకు చాలా డిమాండ్ ఉందని, వాటిని సంపాదిస్తే మంచి రేటుకు అమ్మి సొమ్ము చేసుకుందామని నాగాచారి చెప్పాడు. దాంతో శోభన్ జింక కొమ్ముల కోసం ఆరా తీసి, సూరారంలో ఒక వ్యక్తి వద్ద జింక కొమ్ముల జాడ తెలుసుకొని రూ.2000లు చెల్లించి రెండు కొమ్ములు కొనుగోలు చేశాడు. వాటిని తెచ్చి నాగాచారికి ఇచ్చాడు. సికిం ద్రాబాద్ మార్కెట్లో వాటిని అమ్మకానికి పెట్టి అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలని పథకం వేశారు. ఇంతలో విశ్వసనీయ సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ పోలీసులు, మెదక్ ఫారెస్ట్ రేంజ్ అధికారు లతో కలిసి నిందితులను అదుపులోకి తీసుకొని రెండు జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం నిందితులను బోయి న్‌పల్లి పోలీసులకు అప్పగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న తీగల కృష్ణారెడ్డి

రేవంత్ నాయకత్వాన్ని బలపరచాలి : తీగల

సరూర్‌నగర్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు మంచి పాలన అందుతున్నదని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరిచి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తల మీద ఉన్నదని మహే శ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం నియోజ కవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ మీర్‌పేట్ శాఖ మాజీ అధ్యక్షుడు సామిడి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మీర్‌పేట్‌లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా తీగల మాట్లాడుతూ గత ఐదేళ్లలో నియోజకవ ర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. రంగారెడ్డి జడ్పీచైర్‌ప ర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీమెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బేర బాలకిషన్, ఆకుల అరవింద్‌కుమార్, పల్లె పాండుగౌడ్, బొర్ర జగన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, మల్లేశ్, కరు ణాకర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, శైలజారెడ్డి, మహ్మద్, రాముగౌడ్, రవినాయక్, సంతోష్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ విజేత అంబేడ్కర్ కళాశాల జట్టు

రాంనగర్: ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం ముగిశాయి. పలు కళాశాలలకు చెందిన ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. అంబేడ్కర్ కళాశాల జట్టు ఓవ రాల్ చాంపియన్‌షిప్‌గా నిలిచింది. సర్దార్ పటేల్ కళాశాల జట్టుపై 9-2 తేడాతో గెలుపొందింది. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజీల సెక్రటరీ డాక్టర్ కె.కృష్ణ, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్‌తోపాటు ఓవరాల్ చాంపియన్‌షిప్ షీల్డులు అందజేశారు.

తెలంగాణలో బీజేపీ గెలిచే మొదటి స్థానం చేవెళ్లనే

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి వ్యాఖ్య



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ గెలిచే మొదటి స్థానం చేవెళ్లయేనని, ఇక్కడి అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలువబోతున్నారని ఆ పార్టీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మోదీ పవనాలు వీస్తున్నాయని పేర్కొన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజ కవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్‌లో గల సీకే ఆర్‌కేటీఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి, వాటి పరిష్కారం కోసం పని చేసేవారినే ప్రజలు గుర్తించి ఆదరిస్తారన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి లాంటి సౌమ్యులు, మేధావులు పార్లమెంటులో ఉండాల్సిన అవసరం ఉన్న దన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కాటేపల్లి సూచిం చారు. బీజేపీ చేవెళ్ల అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్లలో ఈసారి తాను రెండు లక్షల మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు.

బోగస్ ఓట్లతోనే బీఆర్‌ఎస్ గెలిచింది : అందెల, బొక్క

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో కేవలం దొంగ(బోగస్) ఓట్లతోనే బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితారెడ్డి గెలిచారని, నైతికంగా బీజేపీదే విజయమని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. జల్‌పల్లిలాంటి ముస్లిం మైనారిటీ ప్రాంతాల్లో 20వేలకు పైగా దొంగఓట్లే తమను ఓడగొట్టాయని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్, బడంగ్‌పేట్, మీర్‌పేట్ శాఖల అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పెండ్యాల నర్సింహ, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాధాధీరజ్‌రెడ్డి, నాయకులు జంగయ్యయా దవ్, పాపయ్యగౌడ్, శంకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మదన్‌మోహన్‌గుప్తా, అశోక్‌గౌడ్, మాధ వాచారి పాల్గొన్నారు.

నాగోల్‌లో వ్యక్తి దారుణ హత్య

● పొట్టలో పొడిచి.. గొంతుకోసి, కిరాతంగా చంపిన దుండగులు

● స్నేహితుడే నిందితుడు..?



మల్లికార్జున్ (ఫైల్)



రోదిస్తున్న కుటుంబీకులు

మన్సూరాబాద్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): నాగోల్ మూసీ సమీపంలోని లక్ష్మీన ర్సింహాస్వామి కాలనీలో పట్టపగలే ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పదునైన ఆయుధంతో పొట్టలో బలంగా పొడిచి, గొంతు కోసి దుండగులు హత్య చేశారు. స్నేహితుడే హత్య చేశాడని.. వివాహేతర సంబంధమే కారణమని పోలీసులు భావిస్తున్నారు. బంధు వులు, నాగోల్ పోలీసుల కథనం ప్రకారం .. నాగోల్ డివిజన్ ఈశ్వరీపురి కాలనీలో దేరం గుల మల్లికార్జున్ అలియాస్ మర్డర్ మల్లేష్ (28), భార్య షిరీన్, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. మల్లికార్జున్ కిరాయికి ఆటోడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. రెండు రోజుల కిందట భార్యాపిల్లలను పుట్టింటికి పంపించి, తల్లి లలితతో కలిసి ఇంట్లో ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు బైకుపై మల్లికార్జున్ ఇంటికి వచ్చి.. అతన్ని ఎక్కించు కొని తీసుకెళ్లారు. కాగా, నాగోల్ డివిజన్ పరిధి లక్ష్మీనర్సింహాస్వామి కాలనీలో రోడ్డు నం.12లో మూసీకి సమీపంలో కత్తిపోట్లకు గురై ఓ వ్యక్తి రక్తం మరకలతో పడి ఉన్నాడని స్థానికులు మంగళవారం సాయంత్రం పోలీసులకు సమా చారం అందించారు. అక్కడికి వెళ్లిన పోలీ సులు హత్యకు గురైనది మల్లికా ర్జున్‌గా గుర్తిం చారు. కుటుంబ సభ్యులకు సమా చారం అందించ టంతో వారు అక్కడికి వచ్చారు. ఉదయం ఇంటికి వచ్చి బైకుపై ఎక్కించుకొని వెళ్లిన స్నేహితులే అతన్ని హత్య చేసినట్లు పోలీ సులు భావిస్తున్నారు. పదునైన ఆయు ధంతో మల్లికార్జున్ పొట్టపై మూడు చోట్ల బలంగా పొడవటంతో పేగులు బయటికి వచ్చాయి. గొంతు కూడా కోసిన దుండ గులు కిరాతకంగా హత్య చేశారు.

ముందే ప్లాన్

అతని హత్యకు ముందే ప్లాన్ చేసుకున్న దుండగులు.. మద్యం తాగించి, పథకం ప్రకారం హత్య చేసినట్లు తెలుస్తోంది. స్థాని కంగా రెండు బీరుసీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు వివాహేతర సంబంధమే కారణమై ఉంటుందని అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. స్నేహితుడు అర్జునే హత్య చేశాడని అనుమానిస్తూ హతుడి తల్లి లలిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు. అంతేకాకుండా మల్లికార్జు న్‌పై గతం లో పలు ప్రాంతాల్లో కొట్లాటలకు సంబంధించిన కేసులున్నాయని పేర్కొంటు న్నారు. ఇదిలా ఉండగా.. స్నేహితుడు అర్జునే అతన్ని హత్య చేసినట్లు పోలీసులు భావిస్తు న్నారు. హత్యకు గురైన మల్లికార్జున్ చేతిపై స్నేహితుడైన అర్జున్‌పేరును పచ్చబొట్టు పొడి పించుకున్నాడు. అర్జున్ భార్యతో మల్లికార్జున్ అసభ్య ప్రవర్తనే హత్యకు దారితీసి ఉంటుం దని పోలీసులు భావిస్తున్నారు. మల్లికార్జున్‌ను హత్య చేసింది ఒక్కడేనా..? మరికొంత మంది ఉన్నారా..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. హత్య విషయం బయటికి రావ టంతో అర్జున్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిలొంగిపో యినట్లు తెలుస్తుంది. అతన్ని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు కిషన్



గొప్ప నాయకురాలు మల్లు స్వరాజ్యం

హయత్‌నగర్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు డి.కిషన్ హాజరై, స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన గొప్ప నాయకురాలు మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. దున్నేవాడికి భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కలిగించాలని అనేక పోరా టాలు చేసిన యోధురాలని కొనియాడారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నిస్వా ర్థంగా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, నాయకులు సత్యనారాయణ, భాస్కర్, శంకరయ్య, ఆశీర్వాదం, యాదగిరి, విజయ్‌కుమార్, యాదయ్య, వెంకటకృష్ణ, పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

వనస్థలిపురం, మార్చి 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతోపాటే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని రాణించాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీ ర్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సచివాలయ నగర్ కాలనీకి చెందిన క్రితి మిశ్రా ఆగ్రాలో జరిగిన పదవ క్రాస్బో షూటింగ్ చాంపియన్‌షిప్ 2023 పోటీల్లో బంగారు పతకాన్ని సాధించింది. ఈ మేరకు మంగళవారం క్రితిమిశ్రా తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి శారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే విద్యతో పాటే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకుని పోటీ ల్లో రాణించాలన్నారు. అనంతరం క్రితి మిశ్రాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దూసరి మధు గౌడ్, క్రితి మిశ్రా తల్లిదండ్రులు రాధేశ్యామ్, రాజిరెడ్డి, విఠల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

చాదర్‌ఘాట్, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ హైదరా బాద్-2 డిపో నుంచి నడిచే బస్సు సర్వీసులకు సంబంధించి ప్రయాణికుల నుంచి అవసరమైన సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు బుధవారం సాయంత్రం 4గంటల నుంచి 5 వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వ హించనున్నట్లు డీఎం కృష్ణమూర్తితెలిపారు. ఉద్గీర్, బీచ్‌కుంద, జూకల్, కొల్లాపూర్, విజయవాడ, బైలడిల్లా, జగదల్‌పూర్, బెంగళూరు, తొర్రూర్ వెళ్లే బస్సులు ప్రయా ణికులకు మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రయాణికులు నేరుగా డీఎంతో మాట్లాడేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. 9959226249 ద్వారా ప్రయాణికులు డయల్ యువర్ డీఎం ద్వారా సంప్రదించవచ్చన్నారు.

శ్రమదోపిడీ నుంచి మానవాళి విముక్తే లక్ష్యం

వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగాచారి

ఎల్‌బీనగర్, మార్చి 19(ఆంధ్రజ్యోతి): శ్రమదోపిడీ సమాజం నుంచి ప్రపంచ మానవాళిని విముక్తి చేయడమే లక్ష్యమని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగాచారి స్పష్టం చేశారు. మంగళవారం కొత్తపేటలోని వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వర్కర్స్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్‌కేపురం డివిజన్ కన్వీనర్‌గా ఎండీ ఇస్మాయిల్, చైతన్యపురి డివిజన్ కన్వీనర్‌గా దండు నిరంజన్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవి నీతి లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక కర్షక రాజ్యాధి కారాన్ని సాధించే దిశగా పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండాలల్లో కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

'హెచ్‌ఆర్‌ఏ తగ్గింపుపై పునరాలోచన చేయాలి'

కవాడిగూడ, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ తగ్గింపుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లా యీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దుబ్బాక యాదయ్య, బి.పద్మా రావు డిమాండ్ చేశారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లో అంబేడ్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడారు. హెచ్‌ఆర్‌ఏ తగ్గింపు బాధాకరమన్నారు. యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం, ఆర్టీసీ యాజమా న్యాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పి.సుభాష్, ఎస్. సురేష్, వల్లూరి బాబు, బి.డి.రావు, ఎం.రవీందర్, పి.ప్రభాకర్ పాల్గొన్నారు.

● కాంగ్రెస్‌లోకి కమ్మగూడ మాజీ సర్పంచ్



తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్‌కు చెందిన కమ్మగూడ మాజీ సర్పంచ్ వలిగే బాబు మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొశిక ఐలయ్య, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కాంగ్రెస్ నాయకుడు రాగ్యా నాయక్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. - హయత్‌నగర్, ఆంధ్రజ్యోతి

యువత అవినీతిపై పోరాటం చేయాలి

రాంనగర్: యువతీ, యువకులు స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో అవినీ తిపై పోరాటం చేయాలని సీనియర్ జర్నలిస్టు పాశంయాదగిరి పిలుపుని చ్చారు. మంగళవారం ఎస్వీకేలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో షహీద్ భగత్‌సింగ్ స్మారక యువ జనోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర యువజన శాఖ సహకారంతో యువ కవి - గాయ కుల సమ్మేళనం జరిగింది.